TO :


యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018 - 2020

RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


| సంపుటి :13 | సంచిక : 6 | 2018 నవంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : ₹ 5 |
|---|---|---|---|---|
| Vol | No | November | Pages | Rs |

**CHRISTAVANAADU** TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513


**స**ర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దాని ననుగ్రహింప నిచ్ఛయించునో వానికి అనుగ్రహించుననియు నీవు తెలిసికొనువరకు.... ★

సర్వోన్నతుడైన దేవుడు విశ్వాధికారి. ఆయనే మానవుల రాజ్యానికి అధికారి. ప్రజలను పాలించేందుకు అధికారులుగా ఆయన ఇచ్ఛ ప్రకారం ఎవరినైనా ఆయన నిర్ణయించి అనుగ్రహిస్తారన్నదే పై 'లేఖన భావం'. కాబట్టి ఆయనిష్టప్రకారం ఏర్పరచబడే ప్రభుత్వము... తద్వారా ఏర్పడే పాలకులు అధికారులను గూర్చి మనం ప్రార్థించాలి. వారు మనయెడల మంచి పనులే చేస్తారన్న నమ్మకం కలిగుండాలి. ఎందుకంటే మనపై పాలకుల్ని నిర్ణయించే దేవుడు 'మంచివాడు'... 2లో

### రెవ.స్టీఫెన్ ప్రసంగీకులుగా కాకినాడలో

## ఉపవాస ప్రార్థన - వాక్య - ఆత్మ సమావేశములు



__కాకినాడ :__ సి.టి.సి. చర్చ్‌లో రెవ. స్టీఫెన్ ప్రసంగీకులుగా 'ఉపవాస ప్రార్థన – వాక్య – ఆత్మ సమావేశములు' పేరుతో అక్టోబర్ 28వ, తేదీన రాత్రి జరిగింది. స్థానిక కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

**13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు తెలిపినవారందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు - ఎడిటర్.**




ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్ని ఇస్తుందని ఎలా అనుకుంటావు?

**- పరిపూర్ణానంద**




మానసిక సోమరితనము మనిషిని మసకబారుస్తుంది.

**- డా. నిరీక్షణ కె.కంచర్ల**
హైద్రాబాద్



గుండ్రంగా తిరిగేదే భూమి, కాలేదే నిప్పు, పోరాడేవాడే మనిషి

**- పవన్ కళ్యాణ్**
'బాలు' చిత్రంలో



**2018 డిసెంబర్ 3వ, తేదీన 'బాడీ ఆఫ్ క్రైస్ట్' ఫౌండర్ డా.పి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో "ఐక్య క్రిస్టమస్ వేడుక"** వివరాలు 8వ, పేజీలో

డా.పి.సతీష్‌కుమార్ జూన్ నెలలో విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో కొందరు మాట్లాడిన మాటలు లేఖనాలకు వ్యతిరేకంగా సాగాయన్న చర్చలు జరిగాయి. అందు కొంత వివరణ 'క్రైస్తవనాడు' తదుపరి పేపర్లో పాఠకులు చదువగలరు. రాజమండ్రిలోనైనా సేవకులు తమ మాటలు లేఖనానుకూలంగా ఉండేటట్లు చూసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## యూనివర్సిటి ఆఫ్ జెరుసలేమ్

(యెరుషలేము విశ్వవిద్యాలయము)

యూనివర్సిటి ఆఫ్ జెరు సలేమ్, భారతదేశంలో మరియు ఇతర దేశములలో థియోలాజికల్ విద్యారంగంలో ప్రఖ్యాతిగాంచిన కేంద్రంగా ఆమోదించబడినది.

**దూర విద్య**



**డా॥ ప్రొ॥ వి. అల్‌బర్ట్ జయసింగ్**
**ఎమ్.ఏ., ఎమ్.బి.ఏ., ఎల్.ఎల్.డి. పి.హెచ్.డి. డి.సి.ఎల్., ఎఫ్.ఆర్.సి.ఎస్.**
**ఫౌండర్**

- దూరవిద్య ద్వారా పాఠ్యంశమలు మరియు పరీక్షలు నిర్వహించబడును.
- విశ్వవిద్యలయానికి హజరు కాకుండ ఇంటి వద్దనే కోర్సును పూర్తి చేయవచ్చును.
- దైవ జనులు, దైవ సేవకులు మరియు క్రైస్తవ సహోదరి, సహోదరలు అందరూ ఈ కోర్సులు చేయటానికి అర్హులు.
- ఎటువంటి సంఘ విబేదములు లేకుండా క్రైస్తవులందరూ అర్హులు.
- ప్రత్యేకంగా తెలుగు భాషలో కోర్సులు అందుబాటులో కలవు.
- కోర్సులకు అనుగుణమైన పాఠ్యంశములు అందించబడును
- కోర్సులలో ప్రవేశం కొరకై సంవత్సరంలో ఎప్పుడైన సంప్రదించవచ్చును.

**ICM యాక్ట్, 1872 ప్రకారం యూనివర్సిటీ ఆఫ్ జెరూసలేమ్‌లో ఒక భాగమైన జెరూసలేమ్ సినోడ్ సంస్థ ద్వారా పరిశుద్ధ వివాహం జరిగించే అర్హత కల్గిన ఆథరైజేషన్ లైసెన్స్ పొందుకొనుటకు దరఖాస్తు చేసుకోగలరు.**

**• అందించబడు కోర్సులు :**
సి.టిహెచ్., డి.టిహెచ్., (C.Th., D.Th.,)

**• మాస్టర్స్ :**
ఎమ్.టిహెచ్., ఎమ్.డివినిటి., ఎమ్.మిన్.,
(M.Th., M.Div., M.Min.,)
ఎమ్.బి.ఏ. (క్రిస్టియన్ బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్)
(MBA (Christian Business Adiministration)
ఎమ్.ఏ. (క్రిస్టియన్ కౌన్సలింగ్)
(M.A.(Christian Counseling)
పి.జి.డిప్లొమ ఇన్ క్రిస్టియన్ కౌన్సలింగ్.
(PG Diploma in Christian Counseling).

**• బ్యాచలర్స్ :**
బి.టిహెచ్., బి.డి., డి.మిన్., (B.Th., B.D., B.Min.)
బి.బి.ఏ. (క్రిస్టియన్ బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్)
(BBA (Christian Business Adiministration)

**• డాక్టరల్ ప్రొగ్రామ్స్:**
డి.మిన్., డి.డి., డి.టి.హెచ్., ఎస్.టి.డి., (D.Min., D.D., D.Th., S.T.D.,)
పి.హెచ్.డి. ఇన్ బిబ్లికల్ స్టడీస్ (Ph.D. in Biblical Studies)
పి.హెచ్.డి. ఇన్ క్రిస్టియన్ కౌన్సిలింగ్ (Ph.D. in Christian Counseling)
పి.హెచ్.డి. ఇన్ క్రిస్టియన్ లీడర్‌షిప్ (Ph.D. in Christian Leadership)
పి.హెచ్.డి. ఇన్ చర్చ్ మేనేజ్‌మెంట్ (Ph.D. in Church Management)

అప్లికేషన్ ఫారం మరియు బ్రోచర్ పొందుటకు పోస్ట్ / మెయిల్ / ఎస్.ఎమ్.ఎస్ ద్వారా మీ పూర్తి అడ్రస్సు వివరముగా తెలిపి, మీరు ఏ బాషలో కోర్సుని చేయదలచినారో ఆ బాషను ఎంచుకొని మాకు పంపగలరు.
**(ఇంగ్లీషు/తమిళ్/హింది/మలయాళం/తెలుగు)**

యూనివర్సిటి ఆఫ్ జెరుసలేమ్
పోస్ట్ బాక్స్ నెం.26,
నెం.2, వాణిలైయరాసు స్ట్రీట్,
(ఫిలిప్స్ హాస్పిటల్ వెనుక)
తాంబరం వెస్ట్, చెన్నై,
తమిళనాడు - 600 045

ఫోన్ : +91-44-4218 5566
మొబైల్ : +91 90 94 94 94 91
ఇ-మెయిల్: info@ujglobal.org
వెబ్‌సైట్ : www.ujglobal.org

www.facebook.com/ujglobal — whatsapp 0 9094949491
www.youtube.com/ujglobal — Viber 0 9094949491




*LAST CHANCE TO JOIN*

**MBBS / MD, IN PHILIPPINES FOR 2018**

***Pay only Rs.2,50,000/-*** *(Including College fee, Visa Process, Flight Tickets & Etc.).*

**We will take the Students to join in this month of November. NEET exam not required.**

***Golden Chance Hurry up. Only few seats Available.***

*Please contact for immediate Admission and more details :*
***M.Joshua & Danielson***
**+91 9866 060 731** (Whatsapp also same number)

***New Hope Educational Consultancy***
***Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.***


**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★**

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# కొత్తనేల... మంచి విత్తనం!



ప్రతి విద్యార్థికి స్కూలు జీవితమే భావిజీవితానికి సోపానం. బాల్యం నుంచి భావిజీవితానికి బీజం పడేదిప్పుడే. కొందరు కాలేజీలకు, ఇంకొందరు డిప్లొమా కోర్సులకు ఇలా ఎవరి సానుకూలతను బట్టి వారికి అనుకూలమయ్యే వాటిని ఎంచుకుంటారు. వాటిని కొనసాగించుటకు వారి తలిదండ్రుల ఆలోచనా విధానాలను బట్టి ముందుకెళ్తుంటారు. పిల్లల ఆలోచనలకు విలువిచ్చే కుటుంబీకులూ లేకపోలేదు. ఏదేమైనా పిల్లల భావిజీవితాలకు బంగారు బాటలు వేయాల్సింది ఇక్కడేనన్నది సాధారణంగా అందరూ ఎరిగిందే. విద్యార్థుల హృదయాలు ఆ సమయాల్లో ఓ క్రొత్తనేలగా మనం భావించాలి. మంచి విత్తనం విత్తాలి. విత్తనం వేసేటప్పుడు రైతు నేలపై ఎంతో శ్రద్ధ కనబరుస్తాడు. లేకుంటే పంట దిగుబడిరాదు. అలాగే ప్రతి విద్యార్థి హృదయాన్ని ఓ కొత్తనేలగా భావించి మంచి విత్తనం వేయాలి. ఆ విత్తనానికి ఎరువుగా జీవితం ఎంతగొప్పదో తెలపాలి. మరలా రానిదీ జీవితమని చెప్పాలి. దీన్ని ఆనందంగా ఆహ్లాదంగా తోటి వారికెంతో సంతోషానందాలను కలిగించేదిగా మలచుకొనేట్లు తెలియజేయాలి. జీవితంలోగల ఒడిదుడుకులను ఎలా అధిగమించాలో నేర్పుట విద్యార్థి దశనుంచే మొదలుపెట్టాలి. అందుకు సులువైన మార్గం ఆధ్యాత్మికతే. చిన్ననాట నుంచే దాన్ని అలవర్చాలి. ఇది పరిశుద్ధ గ్రంథం ద్వారా ఈ లోకానికి దేవుడు తెలిపిన నిత్యసత్యం. దాన్నినను సరించుట మేలే చేస్తుంది గాని ఎట్టిపరిస్థితిల్లోనూ కీడు చెయ్యదని ఘంటాపథంగా చెప్పొచ్చు. దేవుని మాట ఎంటో చదవండి...

**బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు వృద్ధుడైనప్పుడును దానినుండి తొలగిపోడు. (సామె 22:6)**

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్


**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



భూమ్మీద జీవం ఆవిర్భవించి నేటికి కొన్ని కోట్ల సంవత్సరాలైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే మనిషి పుట్టి అనేక వేల సంవత్సరాలైందని చెబుతున్నారు. క్రైస్తవుల్లో కూడా కొందరు పండితులు మనిషి భూమ్మీద పుట్టి 6 వేల సంవత్సరాలైందని చెప్పుట మనం వింటున్నాం. అది ముమ్మాటికి అబద్ధం. ఆవిర్భవించి ఎన్నివేల సంవత్సరాలైనా మనిషి ప్రయాణం మాత్రం ఆగలేదు. మొదట పుట్టిన ఆదాము, హవ్వలనుండి నేడు పుట్టిన మనిషి వరకు ఒక చోటి నుండి మరోచోటికి ప్రయాణిస్తూనే ఉన్నారు. ఎందుకలా ప్రయాణిస్తున్నారని ఆలోచిస్తే ప్రారంభంలో దేవుడు పలికిన మాటకు నెరవేర్పే అది. ఆనాటినుండి నేటికీ మనిషి సాగిస్తున్న ప్రయాణం ఆగుట లేదు. ఆగదుకూడా. 'మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించండి' అన్న దేవుడు మాటకు నెరవేర్పే ఈ ప్రయాణం. ఇందునుబట్టి దేవుని మాట ఎంతైనా నమ్మదగినది, నిత్యమైనదనుట నిర్వివాదం. దేవుడు పలికిన మాటలో ఎంత అద్భుతం దాగివుందో ఓసారి చూద్దాం.

నేడు గొప్ప దేశాలుగా కీర్తించబడుతున్న వాటిని చూచి అనేకులు మురిసిపోతుండుట మనకు తెలిసిందే. ఆ దేశాలు అభివృద్ధి పథంలో నడుచుట చూచి మరికొన్ని దేశాలు ఓర్వలేకుండుటా వింటున్నాం. కాని ఆయా దేశాలు కొన్ని వేల సంవత్సరాల క్రితం మరుగున పడినవే సుమా! మనిషి సాగించిన ప్రయాణంలో కనుగొన్న దేశాలని మన పాఠ్యంశాల్లో చదువుకున్నాం. దేవుని మాట ప్రకారం మనిషి ప్రయాణించకపోతే ఆ దేశాలు కనుగొనబడేవా? లేదనే చెప్పాలి. ప్రయాణిస్తున్నందువల్లే నేడు అనేక దేశాలు వెలుగుచూచాయి. కాదనగలవారెవరు? అంతేకాకుండా మనిషి వేస్తున్న ప్రతీ అడుగులో ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెపుతున్నాడు. మనుష్యావిర్భావం నుండి నేటి వరకు ప్రయాణం సాగిస్తూనే ఉన్నాడు. ఏనాటికీ ఆపడు కూడా. ఎందుకంటే అది దైవచిత్తం.

దేవుని మాట మనుష్యుల్లో ఎలా నెరవేరుతుందో. మనిషిలో కదలికలు లేనిచో వారిని శవంగా పరిగణిస్తారు. అందుకే పుట్టిన శిశువు విషయంలో కూడా కదలికల ద్వారానే జీవం ఉందో లేదోనని ధృవీకరిస్తున్నారు. ఇందును బట్టి కదలికలు ఉంటేనే జీవం ఉందని అర్థం. ఈ విశ్వంలో ప్రతిదానికి కదలికలు ఉన్నాయని మనకు తెలుసు. కదలికలు లేకపోతే జీవం లేనట్లేనని గ్రహించాలి. మనకు నివాసయోగ్యమైన భూమి నుండి మన కాళ్లక్రింద ఉన్న ఇసుక రేణువు వరకు జీవం కలిగి ఉన్నాయని గమనించాలి. దేవుని మాటవల్ల ఏర్పడ్డ అవే మనకెంతో ఉపకరిస్తున్నాయి. మరి మనిషి కదలికలు? ఈ లోక విజ్ఞానం వైపా? లేకా దేవుని జ్ఞానం వైపా? మనిషి విజ్ఞానానికి కారణం ఈ సృష్టే. విజ్ఞానాన్ని సముపార్జించుకుంటున్న మనిషి సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన ప్రేమను కనుగొనలేకుండుట ఎంతో బాధాకరం. మనిషి విజ్ఞానాన్నే గొప్పదిగా చూస్తున్నాడే గాని సమస్త సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని కనుగొనుటకు ప్రయాణం చేయలేకపోతున్నాడు. చివరకు దేవునికే దూరమైపోతున్నాడు. ఇది సమంజసమా? పుట్టి సంవత్సరమైన బిడ్డ బుడిబుడి అడుగులు వేస్తూ నడుస్తుంటే తల్లిదండ్రులు చూచి ఎంత ఆనంద పడుతుంటారో చూస్తున్నాం. ఇంకా పూర్తిగా నడవకుండానే ఆ బిడ్డ పాదాలకు చెప్పులు, షూలు ఇలా ఎన్నో రకాల వస్తుసముదాయాన్ని సమకూర్చుతుంటారు. ఆ బిడ్డ ఎదుగుతున్నకొలది సైకిల్, బైక్, కారు ఇలా అనేక సౌకర్యాలను ఎంతో ఇష్టంగా బిడ్డకు బహూకరిస్తుంటారు. ఆ తల్లిదండ్రులను ఆ బిడ్డ కొంతకాలానికి పట్టించుకోకపోతే ఎంత వేదన చెందుతారో మాటల్లో చెప్పలేనిది. ఈ భూమ్మీద ఒకరో, ఇద్దరో బిడ్డలు కలిగియున్న తల్లిదండ్రులే ఇంత వేదనకు గురియైతే.. అనేకమంది చూపిస్తున్న అవిధేయతకు దేవాది దేవుడు ఇంకెంత బాధపడతారో ఓసారి ఆలోచించండి. ఆ బాధను ఉహించగలమా? ఉహించే సామర్థ్యం మన మెదడుకు లేదు. ఆ బాధ వర్ణించలేము. దేవుడు తన మార్గంలో నడుస్తున్న బిడ్డలను చూచి ఎంత సంతోషపడతాడో, తన మార్గానికి వ్యతిరేకంగా నడుస్తున్నవారిని చూచి అంతకుమించి వేదన చెందుతారు. ఆ వేదనను తెలియజేయుటకే 2 వేల సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు భూమ్మీదకు వచ్చారు. ఆయన ప్రయాణం దేవునిలో సాగించారు. ఆయన చూపిన మార్గం వలన ఆయన్ను శకపురుషునిగా లోకం గుర్తించింది. మనం పూజార్హునిగా పూజిస్తున్నాం. ఆయన దేవునిలో బలంగా ప్రయాణించింది కొంతకాలమే. తద్వారా ప్రపంచాన్ని శాసించే హక్కు యేసుక్రీస్తుకు దేవునివలన సంక్రమించిందని మనం ఘనంగా ప్రకటిస్తున్నాం.అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడిచే వారికీ ఆ ఘనత సంప్రాప్తమగుట వివేచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. నేడు క్రీస్తు శకం క్రీస్తు పూర్వం అని చరిత్రను రెండుగా విభజించి చదువుకుంటున్నామంటే దానిక్కారణం మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని మార్గంలో నిస్వార్థంగా నడచుటే. ఆయనకే కాకుండా దేవుని మార్గంలో నడిచే ప్రతివారికి గుర్తింపు రావటం ఖాయం. అది దేవుని నుండి పొందే ఆశీర్వాదం కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

Living Word Theological College

# LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



**Offers**
**Bachelor of Theology**
**2 Years Residential Course**

**Qualifications**
**Born Again & Inter Pass**

**Contact for**
**Application & Prospectus**

**# 101, YMCA Complex, Sarojini Devi Road, Secunderabad - 500 003**
**Ph : 040 27804433**
**njmoffice@gmail.com**

**Director : Rev.Dr.Dhanraj Kota**
**9849272313**

PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL

*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

# NGO CONSULTENCY

Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841

DOWNLOAD FREE ! **'CHRISTAVANAADU'**
App @ GOOGLE PlayStore
Email : christavanaadu@gmail.com

# నవంబర్...నాడు!
History...'NOVEMBER'!

**నవంబర్ 1**

❖ క్రీ.శ.1956లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి.

❖ క్రీ.శ.1973లో మైసూరు రాష్ట్రం పేరును కర్ణాటకగా మార్చారు.

**నవంబర్ 3**

❖ క్రీ.శ.1838లో ప్రపంచ ఆంగ్ల దినపత్రికల్లో అత్యధిక సర్క్యులేషన్ గల 'ద టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రచురణ ప్రారంభమైంది.

❖ క్రీ.శ.1893లో విటమిన్ 'కె'ను కనుగొన్న అమెరికా శాస్త్రవేత్త ఎడ్వర్డ్ డోయిసీ జయంతి.

**నవంబర్ 5**

❖ క్రీ.శ.1920 రెడ్‌క్రాస్ సంస్థ భారతీయ శాఖ ఏర్పాటైన రోజు.

❖ క్రీ.శ.1951 పశ్చిమ, మధ్య రైల్వేలు ముంబయిలో ఏర్పాటయ్యాయి.

❖ క్రీ.శ.1967 'ఏటీఎస్-3' కృత్రిమ ఉపగ్రహాన్ని అమెరికా ప్రయోగించింది. రోదసి నుంచి పూర్తిస్థాయిలో భూమి ఛాయాచిత్రాలను తీసిన మొదటి ఉపగ్రహం అది.

**నవంబర్ 6**

❖ క్రీ.శ.1923లో వారినికి ఐదురోజులతో రష్యా ప్రయోగాత్మక కాలమాన పద్ధతిని ప్రవేశపెట్టింది.

**నవంబర్ 7**

❖ క్రీ.శ.1933 గాంధీజీ హరిజనోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రోజు.

**నవంబర్ 8**

❖ క్రీ.శ.1948లో మహాత్మాగాంధీని హత్యచేసినట్లుగా నాథూరాంగాడ్సే అంగీకరించాడు. కానీ అందుకు కుట్ర చేసినట్లుగా మాత్రం ఒప్పుకోలేదు.

**నవంబర్ 9**

❖ క్రీ.శ.1861 ప్రపంచంలో మొదటి ఫుట్‌బాల్ మ్యాచ్‌ని కెనడాలో నిర్వహించారు.

❖ క్రీ.శ.1953లో ఫ్రాన్స్ నుంచి కాంబోడియా స్వాతంత్ర్యాని పొందింది.

❖ క్రీ.శ.2000లో మన దేశంలో 27వ రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ఏర్పడింది.

**లోకోక్తి**

➤ అధికమైన ఆశ ఎవర్నయితే పట్టి పీడిస్తుందో అతడు ఎంతటి పాడు కార్యానికైనా ఒడిగడతాడు. – స్వామి వివేకానంద.

➤ చాలామంది సలహాలు పొందుతారు కానీ వివేకవంతులే వాటినుంచి ప్రయోజనం పొందుతారు. – సర్వేపల్లి రాధాకృష్ణ.

➤ క్రమశిక్షణ సరిగా ఉంటే ఇంకొకరి రక్షణ అవసరం లేదు. – సత్యసాయి బాబా.



They shall become one flesh

# Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

CHRISTIAN MARRIAGE BUREAU · SAM KUMAR INTERNATIONAL MINISTRIES

## క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజ్ బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.



SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in

## బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులైన పాస్టర్ పరమానందం, వారి కుమారుల ఆధ్వర్యంలో

**విశాఖపట్నం**

# విమోచన పండుగలు


పాస్టర్ పరమానందం


డా.ఎలీషా ఆనంద్


డా.సామ్ ఆనంద్




బాప్తిస్మాలిస్తున్న పాస్టర్ పారమానందం



ఇతర రాష్ట్రాలనుండి వచ్చిన వారిని సేవకులుగా అభిషేకిస్తున్న పాస్టర్ పరమానందం





**వి**శాఖలో 'బెతెస్థా మినిస్ట్రీస్' వ్యవస్థాపకులైన పాస్టర్ పరమానందం కుటుంబీకులను ఎరుగని సేవకులు అరుదు. వారు ప్రతీయేటా నిర్వహించే 'విమోచన పండుగలు (రక్షణ సభలు)' అయితే ప్రత్యేకించి చెప్పుకోదగినవిగా జరుపుతారు. అందుక్కారణం – సభల చివరిరోజున వందలాది మంది బాప్తిస్మాలు తీసుకోవడమే!

## సభలనంతరం బాప్తిస్మాలు తప్పవిక్కడ!


తెలుగు రాష్ట్రాల్లో జరిగే సభల్లో బాప్తిస్మాలు తీసుకొనుట చూడడమన్నది బహు అరుదు. పెద్ద బోధకులన్న పేరుగాంచిన వారి సభల్లోనైతే బాప్తిస్మాలన్నవి ఎండమావులే! వారి గురించి, వారి సంఘం గురించి, వారు ఆరాధన(?) జరిపే స్థల గొప్పదనాన్ని చెప్పుకోడానికే సభలు నిర్వహిస్తారన్నది బహిరంగ రహస్యం! అంతా వారి సోదితోనే నింపితే ఇక బాప్తిస్మాలు తీసుకునేట్లు విశ్వాసుల్ని వారేం ప్రోత్సహించగలరు అన్న ప్రశ్నలు తుదకు విశ్వాసుల నోటా వింటుంటాం. అందుకు భిన్నంగా సాగేవే పాస్టర్ పరమానందం మరియు వారి కుమారులైన డా.ఎలీషా ఆనంద్, డా.సామ్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రతీయేటా జరిగే 'విమోచన పండుగలు (రక్షణ సభలు)' అనుట అతిశయోక్తి కాదన్నది విశాఖలోనున్న పాస్టర్ల, సేవకుల సాక్ష్యం.

సభల నిర్వహణకు ముందు కొన్ని నెలలనుంచే విశ్వాసుల్ని ప్రభులో బలపర్చడం, సహవాసం, మారుమనస్సు, అనుభవం, క్రైస్తవ జీవన విధానం అలవర్చుతారు. సభల్లోనూ అందుకు సంబంధించిన బోధలే చేస్తారు. అవి విన్న విశ్వాసులు వారంతట వారే బాప్తిస్మాలు తీసుకునేందుకు ఆయత్తపడతారన్నది ఆ సభల్లో పాల్గొన్న వారు ప్రత్యక్షంగానే చూడగలరు.

తమ తదనంతరం సేవ కొనసాగేట్లు తన బిడ్డలకు తర్ఫీదునిచ్చి ప్రోత్సహిస్తున్న పాస్టర్ పరమానందం కుమార్తెలు, అల్లుల్లు కూడా సేవచేయుట వారి సేవకు సాక్ష్యం. తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల తర్వాతి తరంవారు సేవంటే ఎంటో ఎరుగని వారిగానే కనబడుట బహు విడ్డూరం. అందుక్కారణం – తమను అన్ని విధాలా ఆదరించిన దేవుడు తమ బిడ్డల్ని ఆదరించడన్న సందేహమేనేమో! అందుకే అనేక సేవకులు వారి బిడ్డలు వ్యాపార, ఉద్యోగాల్లో ఉన్నతంగా ఉండాలని భావిస్తూ ఆ వైపు వెళ్లేట్లే ప్రోత్సహిస్తున్నారన్న చర్చలు వినని ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ఉండదన్నది నిజమో కాదో ఆలోచించాలి. అటువంటి సేవకులనేకులకు భిన్నంగా పాస్టర్ పరమానందం మరియు కుటుంబీకులు చేస్తున్న సేవలు ఉండుట మరనేకులు వీరిలా సేవచేసేందుకు సాక్ష్యంగా నిలుస్తాయనుట అతిశయోక్తి కాదు! కుటుంబపరంగా దేవుని సేవను ముమ్మందుకు తీసుకెళ్లే పాస్టర్ పరమానందం వంటివారు మీ ప్రాంతాల్లోనూ ఉంటే వారిని గురించి ప్రార్థించాలని, అటువంటివారి సేవలు మరనేకులకు తెలియపరచాల్సిన బాధ్యత విశ్వాసులకు సహితం ఉందని పలువురు క్రైస్తవ పెద్దలు కోరుతున్నారు. ఈ రక్షణ సభల్లో కొందర్ని సేవకులుగానూ అభిషేకించి ప్రోత్సహిస్తున్న పాస్టర్ పరమానందం చూపిన మాదిరి మరనేక సభల నిర్వాహకులకు మాదిరి కాగలదని సేవకులు చర్చలు చర్చలు జరిపారక్కడ. పాస్టర్ పరమానందం మరియు వారి కుటుంబీకులే గాక ఈ సభల్లో పాల్గొని సేవకులుగా అభిషేకం పొందినవారు రాబోవు రోజుల్లో మరింత దీవెనకరంగా ప్రభువు సేవ జరిగించాలని వారందరికోసం ఆనాడక్కడ పాల్గొన్నవారు ప్రార్థించారు.

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ప్రకటన గ్రంథము 16



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

3. 7:1-8 నందు 144000 మంది ఇశ్రాయేలీయులు ముద్రింపబడుట చదువగలము 12వ అధ్యాయములో ఒక స్త్రీ గర్భిణియై ఒక మగ శిశువును ప్రసవించినట్లు చదువుచున్నాము. స్త్రీ ఇశ్రాయేలు రాజ్యమును సూచించుచున్నవి. మగశిశువు 144000 ఇశ్రాయేలు ప్రజలను సూచించుచున్నది. రానున్న ఆ దినములలో స్త్రీ హింసింపబడును (12:13) కనుక ప్రవచనములన్నియు పాలస్తీనా ప్రాంతమునకు పరిమితమైయున్నది.

4. రానున్న ఆ దినములలో పరిశుద్ధులు హతసాక్షులుగా చంపబడుతారు (13:15) కనుక ఈ మహా శ్రమలలో ఇట్లు హతసాక్షులుగా చంపబడినవారు. దేవుని సింహాసనము యెదుట ఉండుట చదువగలము (7:9-11) కాని ఈ శ్రమలు క్రీస్తు విరోధి యొక్క రానున్న రోమా మహా సామ్రాజ్యమునకు మాత్రము పరిమితమై యుండును (ప్రకటన 13).

5. 8:7-12 వచనములలో మొదటి బూర, రెండవ బూర, మూడవ బూర, నాలుగవ బూర ఊదునపుడు దాని ప్రభావము భూమి యొక్క మూడవ భాగముపైన మాత్రమే ఉండుట చదువగలము. కనుక శ్రమలు ఆ నాటి భూమి అంతటిపై ఉండదు.

6. ఆరవ బూర ఊదినపుడు కేవలము మనుష్యులలో మూడవ భాగము చంపబడెను (9:18).

7. శ్రమల యొక్క ప్రభావము యెరూషలేముపైనను ఇశ్రాయేలుపైనను ఉండుట చదువుచున్నాము (11:1-13, 12:1-17).

8. క్రీస్తు విరోధి యొక్క పరిపాలన ఇది వరకు చరిత్రలో ఉన్న రోమా మహా సామ్రాజ్యమునందలి 10 రాజ్యములపై మాత్రము ఉండును (ప్రకటన 13వ అధ్యాయము వ్యాఖ్యానమునందు వివరములు కలవు)

9. 14:8-20 వరకు ఉన్న వచనములలో మహబబులోను గురించి, కౄరమృగమును ఆరాధించువారి గురించి, హతసాక్షుల గురించి మరియు హార్‌మెగిద్దోను యుద్ధము గురించి చదువగలము. కాని ఇవన్నియు పాలస్తీనా ప్రాంతమునకు పరిమితమైఉన్నవి.

10. దేవుని యొక్క ఉగ్రత పాత్రలు కుమ్మరించి తీర్పు తీర్చుట అది క్రీస్తు విరోధి యొక్క రాజ్యమునకు మాత్రము పరిమితమైయున్నది (16:2,16:10, 16:12, 18:1-24). క్రీస్తు రెండవసారి వచ్చునపుడు ఆయన ఒక ప్రాంతమున దిగును (జెకర్యా 14:1-5, ప్రకటన 19:11-21) క్రీస్తు యెరూషలేములో ఉండి పరిపాలించునపుడు కొన్ని దూరప్రాంతముల వారు ఆయన భూమిపై దిగియున్నాడని వెంటనే వారికి తెలియదు (యెషయా 2:2-4, 52:7, 66:19-21, జెకర్యా 8:23)

6:8 నందు కౄరమృగముల వలనను మానవులు చనిపోతారు అని చూచుచున్నాము. ప్రవచనములు చూచినపుడు మొదటి నాలుగు ముద్రల యందలి యుద్ధములు, కరువులు, తెగులు, ద్వారా మరణించు వారిని పక్షులు, కౄరమృగములు తిని వేయును (మత్తయి 24:28, లూకా17:34-37, ప్రకటన 17:17) యెహెజ్కేలు 30:17-21)

6:9-11 నందు అయిదవ ముద్ర విప్పబడుట చూచుచున్నాము. ఈ ముద్ర విప్పబడినపుడు హతసాక్షులుగా చంపబడు వారి మొదటి గుంపును చూచుచున్నాము (ప్రకటన 7:9-17, 15:2-4, 20:4, మత్తయి24:9-13) హతసాక్షులుగా చంపబడిన వారి ఆత్మలు బలిపీఠము క్రింద ఉన్నట్లు చదువుచున్నాము (6:9, 8:3-5, 9:13, 14:18, 16:7)

ప్రశ్న : అయిదవ ముద్రను విప్పినపుడు హతసాక్షులుగా చంపబడువారి గురించి 6:9 లో చదువుచున్నాము, ఈ హతసాక్షులు ఎవరు ?

జ : బైబిల్‌లో మొదటి నీతిమంతుని మరణము అనునది హెబేలు మరణము, అనగా హెబేలు నుండి యేసుక్రీస్తు మధ్యాకాశపు రాకడ వరకు క్రీస్తు నందు మరణించిన వారు ఆయన రాకడలో పరమునకు కొనిపోబడుదురు (4:1) తరువాత 3 1/2 సంవత్సరములు శ్రమలు ఉంటాయి. ఈ 3 1/2 సంవత్సరములలో చంపబడినవారి ఆత్మలు దేవుని బలిపీఠము క్రింద ఉండును 6:9 సంఘము పరలోకమునకు ఆరోహణమైనప్పటి నుండి ఆరవ బూర ఊదు వరకు ఉన్న కాలము మొదటి 3 1/2 సంవత్సరములు, ఈ మొదటి 3 1/2 సంవత్సరములు ఎవరి ద్వార హతసాక్షులుగా చంపబడుతారు ? వీరిని చంపునది మహావేశ్య అనగా ఆనాటి మత వ్యవస్థ (17:2, 17:6) ఈ స్త్రీ పది కొమ్ములు గల కౄరమృగముపై కూర్చోని యున్నది. అనగా రానున్న కాలములో రోమా మహా సామ్రాజ్యమునందలి పది రాజ్యములయొక్క రాజులపై అధికారము కలిగినదైయుండును (17:3). కాని మొదటి 3 1/2 సంవత్సరముల తరువాత ఈ పది మంది రాజులు ఈ మహా వేశ్యను ద్వేషించి తమ అధికారము ఈ కౄరమృగమునకు (క్రీస్తు విరోధికి) ఇచ్చెదరు. (17:8-18) కనుక చివరి 31/2 సంవత్సరములు క్రీస్తు విరోధి పరిపాలన ఉండును.

ప్రశ్న : 6:9 నందు హతసాక్షులుగా చంపబడినవారు ఏ కారణమును బట్టి హతసాక్షులుగా చంపబడుతారు ?

జ : దీని జవాబు అదే వచనములో ఉంది వీరు దేవుని వాక్యము నిమిత్తము తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తము హతసాక్షులుగా చంపబడుతారు. యేసు శిష్యుడు యోహాను కూడ ఇదే కారణమును బట్టి పద్మసు ద్వీపమున పరవాసిగా ఉండవలసి వచ్చెను (1:9). 6:10 నందు హతసాక్షుల ఆత్మలు బిగ్గరగా కేకలు వేయుట చదువగలము. కనుక ఒక మానవుడు తన మరణము తరువాత తన ఆత్మకు మరణము ఉండదు. అట్లు ఈ తన ఆత్మ తిరిగి పునరుత్థానము పొందుకొనువరకు ఈ ఆత్మ మరియు ఆత్మతో పాటు ప్రాణము పరిపూర్ణమైన స్పృహ కలిగి యుండును.

ప్రశ్న : 6:9 వచనము ఆధారముగా ఆత్మ మరియు ప్రాణమునకు మరణము లేదను సత్యమునకు బైబిలులో వేరే ఆధారములు ఉన్నాయా ?

1. పేతురు భక్తుడు మానవుని ఆంతర్యములో ఒక వ్యక్తి ఉన్నాడు మరియు అతడు అంత రంగ పురుషుడు అని చెప్పుచున్నాడు. మరియు ఈ వ్యక్తి క్షయము కాని వాడు అనగా అక్షయుడు అనగా అతనికి మరణము లేదని వ్రాయుచున్నాడు (1పేతురు 3:4). ఇట్లు మానవుని ఆంతర్యములో ఒక వ్యక్తి ఉన్నట్లుగా ఇతర వేదభాగములు కూడ తెలియచేయుచున్నవి (రోమా 7:22, 2కొరింథీ 4:16, ఎఫెసీ 3:16).

2. క్రీస్తు లేని ఒక వ్యక్తి మరణించినపుడు పాతాళము అతని ఎదుర్కోనుటకు యెషయా 14:9-11 లో చదువగలము. అనగా మరణము తరువాత క్రీస్తు లేని వ్యక్తి యొక్క ఆత్మకు మరియు ప్రాణమునకు పాతాళములో నిత్యత్వము గడుపవలసి వచ్చును. ఇచ్చట యెషయా 14:9-11 నందు చెప్పబడిన వ్యక్తి క్రీస్తు విరోధి అయియున్నాడు.

3. యేసు తన్ను విశ్వసించువారికి నిత్యజీవము వాగ్దానము చేసినాడు (యోహాను 3:15-16, 6:54, 58, 17:2-3)

4. వారు మరణమునుండి జీవములోనికి దాటియున్నారు (యోహాను 5:24,6:40, 47)

5. అట్టివారు నిరంతరము జీవించుదురు (యోహాను 6:51)

6. వారు ఎన్నడును నశించరు (యోహాను 10:28)

7. వారు ఇక ఎన్నడును చనిపోరు (యోహాను 11:25-26)

8. మానవుడు ఆత్మను చంపజాలడు (మత్తయి 10:28, లూకా 12:5)

9. చనిపోయిన మోషే యేసుతో మాటలాడుచుండెను (మత్తయి 17:3, ద్వి.కా॥34:6)

10. నరకమునందు పురుగు చావదు (మార్కు 9:43-49)

11. నరకమునందు ధనవంతుడు బాధపడుచు తన కన్నులను ఎత్తెను (లూకా (16:19-31)

12. దేవుని దృష్టిలో అందరు జీవించుచున్నారు (లూకా 20:37-38)

13. "మా బాహ్యపురుషుడు కృశించినను అంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు" అని పౌలు చెప్పుచున్నాడు (2కొరింథీ 4:16-18).

14. ఈ దేహమును విడిచి పెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము (2కొరింథీ 5:8)

15. నేను వెడలి పోయి క్రీస్తుతో కూడ ఉండవలెనని నాకు ఆశయున్నది అని పౌలు చెప్పుచున్నాడు (ఫిలిప్పీ 1:23)

**(17వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



**పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో - "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం.**

## యేసు కు సాదృశ్యం ఇదా?!




**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది హోలీ బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**

***ఇవి చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్***




# ప్రాముఖ్యమైన పరిశుద్ధాత్మ బహుమానం



బిషప్.ఎం.ఎ.పాల్

పరిశుద్ధాత్మ పరిచర్య మరియు యేసుక్రీస్తును గూర్చిన ఒక ముఖ్యమైన ప్రవచనం యెషయా గ్రంథం లో మరియు జెకర్యా గ్రంథంలో వ్రాయబడియుంది.

**ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువార్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్న వారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును దు:ఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దు:ఖించువారికిని (ఉల్లాసవస్త్రములు) ధరింపజేయుటకును బూడిదకు ప్రతిగా పూదండను దు:ఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతియను మస్తకీవృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును** (యెషయా 61:1-3)

**దావీదు సంతతి వారిమీదను యెరూషలేము నివాసులమీదను కరుణనొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దు:ఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దు:ఖించుచు ప్రలాపింతురు** (జెకర్యా 12:10)

క్రొత్తనిబంధన గ్రంథంలో యేసుక్రీస్తు శిష్యులకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా యేసుక్రీస్తును గూర్చి ప్రవచనాత్మకంగా దేవుని ఆత్మ నడిపింపుతో ప్రకటించడం మనం బైబిల్లో చూడగలం.

**అప్పుడు వారిని పిలిపించి - మీరు యేసు నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు, బోధింపను కూడదని వారికాజ్ఞాపించిరి. అందుకు పేతురును యోహానును వారిని చూచి - దేవుని మాట వినుటకంటే నీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక ఉండలేమని వారికి ఉత్తరమిచ్చిరి. ప్రజలందరు జరిగినదాని గూర్చి దేవుని మహిమపరచుచుండిరి గనుక సభవారు ప్రజలకు భయపడి, వీరిని శిక్షించు విధమేమియు కనుగొనలేక వీరిని గట్టిగా బెదరించి విడుదల చేసిరి** (అపొ.కా.4:18-21)

యేసు చేసిన పరిచర్యలో పరిశుద్ధాత్మ ఎంతో ముఖ్యపాత్ర పోషించింది. అదేవిధంగా మన జీవితంలో పరిచర్య అనేది అత్యంత ప్రాముఖ్యమైనది. అందుకు మనకు ఎల్లప్పుడు పరిశుద్ధాత్మ నడిపింపు తోడైయుంటుంది.

**నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును** (యోహాను 16:12,13)

పరిశుద్ధాత్మ దైవిక వ్యక్తిగా వెల్లడిచేయబడింది. మరియు ఇది స్పష్టంగా సువార్తలో చెప్పబడింది.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

నీవు నాయందు యుంచిన ప్రేమ వారియందు ఉండునట్లు, నేను వారియందు ఉండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియజేసితినని చెప్పెను (యోహాను 17:26).

**తండ్రియొద్దనుండి మీయొద్దకు పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును** (యోహాను 15:26)

**అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట మీకు ప్రయోజనకరము, నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు, నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును. ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకము ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళ్లుటవలన మీరికను నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు ఒప్పుకొనజేయును. నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని** (యోహాను 16:7-15).

క్రీస్తు భూమిపై జీవించిన కాలంలో శిష్యులకు ప్రార్థన ద్వారా పరిశుద్ధాత్మను పొందమని చెప్పారు.

పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహించుననెను (లూకా 11:13).

యేసుక్రీస్తు తన పరిచర్యాకాలంలో మీకు ఆదరణ కలిగే విధంగా తండ్రిని వేడుకొంటానని శిష్యులకు భరోసానిచ్చారు.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

పునరుత్థాన దినమందు సాయంకాలానా యేసుక్రీస్తు శిష్యులున్న మేడగదిలోనికి ప్రవేశించి వారిమీదకి పరిశుద్ధాత్మ ఊదినట్లుగా క్రింది వచనంలో కనబడుతోంది.

**ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి** (యోహాను 20:22).

కాని, యేసుక్రీస్తు మీరు శక్తిపొందునంత వరకు పట్టణంలోనే ఉండుడని వారికి చెప్పారు.

**ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదకి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను** (లూకా 24:49).

**అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదైయ, సమరైయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.**(అపొ.కా.1:8)

పై వాక్యాలనుబట్టి పరిశుద్ధాత్మ గూర్చిన ప్రవచనాలు తెలియపరచబడ్డాయి. చాలామంది క్రైస్తవులు ఈ విషయాన్ని గమనించక పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన సత్యాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. పరిశుద్ధాత్మ పరిచర్యను నిర్వర్తించడంకోసం పరిశుద్ధాత్మను బహుమానంగా పొంది పరిచర్యలో జీవించాలని నా హృదయపూర్వక ప్రార్థన.

# వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు



పి.ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడ వగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. నిర్గమకాండం 20:12

దూరంగా ఒక కాకి కూర్చొని ఉంది. దానికి ఆకలిగా ఉంది. చావడిలోని ముసలి ఎద్దుకు కూడా ఆకలిగానే ఉంది. ఎద్దు నోటికి హితంగాచ, అంత పచ్చగడ్డి కావాలి.. దొరకదు. కాకికి ఎద్దు వెన్నుమీద ఉన్న పుండు కావాలి.. దొరుకుతుంది. కాకి పొడిచినప్పుడు ఎద్దుకు బాధగా ఉంటుంది. నొప్పిగా ఉంటుంది. పౌరుషంగా ఉంటుంది. అంతలోపే ఏడుపు కూడా ఉంటుంది.

ఇప్పుడది పనిచేయలేని ముసలి ఎద్దు- వ్యవసాయానికి పనికిరాని ఎద్దుకావచ్చుకాని ఒకప్పుడు ఆ ఎద్దు ఎలా బతికింది రాజులా బతికింది. దాని యజమాని దానిని చూసి గర్వ పడేవాడు. దానికి తోడుగా జత ఎద్దును తీసుకొనివచ్చి రెండిటినీ బాగా అలంకరించి ఊరంతా ఊరేగించి పొంగిపోయేవాడు. "నా ఎద్దుల శౌర్యాన్ని చూస్తారా? అని బండి మీద పుట్టెడు వడ్ల బస్తాలను వేసి ఆ బరువును చేరువులో ఈ మూలనుంచి ఆ మూలవరకూ నా ఎద్దులు లాగుతాయి చూడండి. అని సవాలు చేసాడు. ఊరు ఊరంతా ఆ పరాక్రమం చూడడానికి జమ అయ్యింది. అంతటా ఉత్సవం- ఎద్దులకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. యజమాని చర్నాకో తోపకముందే అవి అంత బరువును, పుట్టెడు వడ్లను ఈడ్చి అవతల పారేశాయి. ఆ పరాక్రమం నేడు ఆ ముసలి ఎద్దుకు గుర్తుకు వచ్చింది.

ఇవాళ ఆ పరాక్రమాన్ని ఆ యింట్లో గుర్తు చేసుకొనేవారు ఎవరూ లేరు. మురిపెంగా ఆ విషయాన్ని మాట్లాడుకొనేవారూ లేరు. "నా జత ఎద్దు అదృష్టవంతురాలు ముందే చనిపోయింది" అనుకొంది ఆ ఎద్దు.

కాకి మళ్ళీ కావుమంది. ఎద్దు పుండు దానికి రుచి. అదివస్తే? వచ్చి పుండును పొడిస్తే? తోకతో కూడా విసురుకోలేని పరిస్థితి" అని ఎద్దు దీనంగా అనుకొంది. యజమాని దానిని పట్టించుకోడు. ఇప్పుడు అతడి ధ్యాసంతా క్రొత్తగా కొట్టంలోకి చేరిన జోడు ఎడ్లగురించే. వయసు ఉండి కళకళలాడుతున్న ఆ జోడు ఎడ్లను చూసి అతడు మురిసిపోతున్నాడు. తనని చూసి? రోత పడుతున్నాడు.

ఒరేయ్!.. అప్పుడే మర్చిపోయావా? నేను నీ దగ్గరకు వచ్చిననాడు నువ్వు ఉత్త పది ఎకరాల అసామివి... ఇవాళ? యిరవై ఎకరాలకు కామందువి... నా రక్తమాంసాలను ఏకం చేస్తేనే కదరా అవినీకు వచ్చింది? అనుకొంది ఆ ఎద్దు. కాని ఆ మాటను ఆ యింట్లో ఎవరు అనుకొంటారు? ఎవ్వరూ అనుకోరు. ఆ యింట్లో కుక్కిమంచంలో కూచుని ఉన్న యజమాని తండ్రి తప్ప.

ఆయన పనికూడ అయిపోయింది. కుటంబం కోసం తన శక్తిని ధారపోసీ ధారపోసీ అంతా ఆవిరి అయిపోయింది. ఇవాళ ఆ ముసలాయన వల్ల ఆ కుటుంబానికి ఎటువంటి లాభంలేదు. అందుకే అతడిని మూల కూర్చోపెట్టారు. మూలనే ఉంచేశారు. కొడుకు పట్టించుకోడు. కోడలు సరిగ్గా అన్నం పెట్టదు. పిల్లలకి తాత అంటే గౌరవంలేదు. గౌరవం కలిగించే మాటలు పిల్లలతో చెప్పాలని ఆ తల్లిదండ్రులకు లేదు.

అప్పుడప్పుడూ ఆ ముసలాయన, ఎవరూలేని సమయం చూసుకొని ముసలిఎద్దు దగ్గరకు వచ్చి కన్నీళ్ళు పెట్టుకుంటాడు. నీ బాధనాకు తెలుసు అన్నట్లుగా చూస్తాడు. ఆ మాటకొస్తే ఆయన బాధమాత్రం ఆ ముసలి ఎద్దుకు తెలియదా?

అదిగో ఆ ముసలాయన్ని కాకిలా పొడవడానికి ఆయన కోడలు వస్తోంది. ఎద్దుకండను పొడవడానికి కాకిరెక్కలు ఆడిస్తోంది. అబ్బా ఎంత బాధగా ఉంటుందో.

వయస్సు మళ్ళిన ఎద్దులను కొనేందుకు కబేళాలు ఉన్నట్టు వయస్సు మళ్ళిన తల్లిదండ్రులను కొనే కబేళాలు లేవు. ఒకవేళ ఉంటేగింటే మనిషి జాతి నిర్మొహమాటంగా వారికి తమ తల్లిదండ్రులను తరలించగలరని దశాబ్దాలు క్రితమే శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. దశాబ్దాలు గడిచిపోయాయి. అదృష్టవశాత్తు అలాంటి కబేళాలు రాలేదు. కాని వాటికి బదులుగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లు, వృద్ధుల శరణాలయాలు, కన్న బిడ్డలు ఉండగా కూడా అనాధలుగా చనిపోయేవారికి దహన సంస్కారాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి.

మనం పుడితే నిద్ర మానుకొని జోలపాడి, నిద్ర పుచ్చిన తల్లిదండ్రులు, మనకు జర్వంకాస్తే వాళ్ళ వళ్లు వెచ్చబడ్డ తల్లిదండ్రులు, మనకు దెబ్బ తగిలితే వాళ్ళ కళ్లల్లో నీళ్లు ఉబికే తల్లిదండ్రులు, ఎన్ని ఆశలు పెట్టుకొని, ఎన్ని ఆత్రాలు పెట్టుకొని, ఎన్ని అపురూపాలు అల్లుకొని బిడ్డలను సాకి తరించి ఉంటారు. ఇవాళ వయసు ఉడిగినంత మాత్రాన వారు కానివారౌతారా?

ఇప్పుడు మనం తప్పకుండా రాయి తీసుకొని కాకిని ఎగరగొట్టాలి. ముసలి తల్లి దండ్రుల చేతిలోని ఊత కర్రలను అవతల పారేసి మన భుజాన్ని అసరాగా యివ్వాలి. ప్రతి పండుగ కాలంలోను మన పెద్దల ఒడిలో క్రొత్త బట్టలు పెట్టి కృతజ్ఞతా పూర్వకంగా వారికి నమస్కరించాలి. అలా చేస్తేనే మానవులం, చేయకపోతే? దానవులం!!!

### రెవ.బి.జె.వి. ప్రసాద్ ప్రభువునందు నిద్రించి తొమ్మిదేండ్లు గతించినా ఆయన్ని గుర్తుచేసుకుంటూ ప్రతీయేటా ఆశ్చర్యకరంగా జరుగుతున్న...

# ఆశీర్వాద కూడిక



రెవ.బి.జె.వి.ప్రసాద్




పాస్టర్ ఇశ్రాయేల్



రెవ.ఎల్.ఎం.పి.ఎస్ కుమార్



శ్రీమతి అమ్మాజి ప్రసాద్



డా.బి.డి.కిరణ్ కుమార్



విశాఖపట్నం జిల్లా అడ్డురోడ్డు దరినున్న 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్' వ్యవస్థాపకులు రెవ. బి.జె.వి.ప్రసాద్ గారు ప్రభువునందు నిద్రించి తొమ్మిదేండ్లు దాటాయి. అయినా ప్రతియేటా జరిగే వారి జ్ఞాపకార్థ కూడికను 'ఆశీర్వాద కూడిక'గా జరుపుట ఇక్కడే చూడగలం! ఈ కూడికలో పరిసర ప్రాంతాల్లోనున్న సంఘాల విశ్వాసులతోబాటు పాస్టర్లనేకులు పాల్గొంటుంటారు. అందుక్కారణం – రెవ.బి.జె.వి.ప్రసాద్ సేవలోనున్నప్పుడు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగానుండి వారిని బలపరచుటయే! వారు నిద్రించిన తదనంతరం వారి కుమారుడు డా.డేవిడ్ కిరణ్‌కుమార్ అదే ఒరవడిని కొనసాగిస్తూ సేవను జరిగిస్తున్నారు. అంతేగాక ప్రతియేటా జరిపుతున్న తన తండ్రి జ్ఞాపకార్థ కూడికను 'ఆశీర్వాద కూడిక'గాను మార్చారు. తద్వారా అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటూ ఆ యా ప్రాంతాల్లోనున్న సేవకులకు, విశ్వాసులకు అండగా నిలబడుతున్నారు. వారి వారి అక్కరల్లో పాలుపంచుకుంటున్నారు. నేనున్నానన్న భరోసానూ ఇస్తున్నారు.

రెవ.బి.జె.వి.ప్రసాద్ సేవలో ముందుచూపుగలవారై అనేకమంది నమ్మకస్తమైన సేవకులను తమ సహచరులనుగా మలచుకున్నారు. అందు తన తోటి వయస్సుగలవారే గాక యవ్వనస్తులూ ఉన్నారు. వారందరి దగ్గర ఇలా పిలిస్తే అలా పలికేవారన్న సాక్ష్యాన్నీ కలిగున్నారు. కాబట్టే ఆయన నిద్రించి తొమ్మిదేండ్లు గతించినా నేటికీ వారెవ్వరూ ఆయన్ని మరువలేకున్నారు. ప్రతియేటా వారిని గురించి, వారు సహకరించిన విధానాన్ని గురించి కొత్త కొత్త సాక్ష్యాలు ఆ యా ప్రాంతాల్లో వినిపిస్తూనే ఉంటాయి. అందువల్లే ఆయన గురించి జరిపే ఈ 'ఆశీర్వాద కూడిక' మరనేకులకు ఆశీర్వాదాల్నే తీసుకొస్తుందన్న సాక్ష్యం పొందింది. ఇది నేడు సేవ చేస్తున్న అనేక సేవకులకు మాదిరియేగాక హెచ్చరిక కూడాను! సేవకులెవరైనా తమ తదనంతరం ఆ సేవను కొనసాగించే విధంగా తగు ఏర్పాట్లను తాము బ్రతికున్నప్పుడే చేసుకోవాలి. అట్టి మాదిరిని ఉంచిపోయిన వారిలో రెవ.బి.జె.వి.ప్రసాద్ ప్రత్యేకులన్న సాక్ష్యం ఆ ప్రాంత సేవకులిస్తున్నది. ఎందుకంటే ఉన్నత చదువులు చదివిన ఏకైక కుమారుడు డేవిడ్ కిరణ్‌కుమార్ అమెరికా దేశంలో ఉద్యోగిగా స్థిరపడేందుకు ఆయత్తపడుతున్న రోజుల్లో రెవ.బి.జె.వి.ప్రసాద్ ఎంతో వేధన చెందేవారు. తమ తరువాత సేవ కొనసాగుట గురించి వారు, వారి శ్రీమతి అమ్మాజి ఎంతో భారంగా ప్రభువుకు ప్రార్థనలు చేసేవారు. ఆ ప్రార్థనలు విన్న దేవుడు ఆ కుమారున్ని తన సేవకు మళ్లించుకున్న విధానం మా కన్నులకు ఆశ్చర్యం అంటున్న సాక్ష్యాలు ఆ ప్రాంతంలో కోకొల్లలు! నేడు రెవ.డా.డేవిడ్ కిరణ్‌కుమార్ తండ్రి అప్పగించిన సేవను ముందుకు తీసుకొళ్తున్న విధానం కూడా మాకాశ్చార్యాన్నే కలిగిస్తుందంటారు ఆ పరిశరప్రాంత సేవకులు.

## రెవ.డా.డేవిడ్ కిరణ్‌కుమార్‌లాంటి వారుంటే..!

రెవ.బి.జె.వి.ప్రసాద్ అప్పగించి వెల్లిన సేవను మరనేకరకాల విస్తృతపరుస్తూ మున్ముందుకు సాగుతున్న రెవ.డా.డేవిడ్ కిరణ్‌కుమార్‌ను విశాఖ జిల్లాలో క్రైస్తవ పెద్దలతోబాటు అనేకమంది కాపర్లు అభినందిస్తుంటారు. వారు ఈ ఆశీర్వాద కూటమి కోసం మాట్లాడుతూ ఓ తండ్రి జ్ఞాపకార్థ కూడిక సంవత్సరాలు గడుస్తున్నా ఏటేటా విస్తృతమవడానికి కారణం రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమారే అంటారు. అటువంటి కుమారున్ని కని, సేవలో తర్ఫీదునిచ్చి తుదకు సేవలోనే ఉండేందుకు కారణమయ్యే విధంగా తమ జీవనాన్ని సాగించిన రెవ.డా.బి.జె.వి.ప్రసాద్, శ్రీమతి అమ్మాజి దంపతులు ఎంతో ధన్యులనీ వారు సాక్ష్యమిస్తుంటారు. ఆలోచిస్తే ఈ మాటలెంత నిజమో నేడు సేవ చేస్తున్నవారికి అవగతమవక మానవు. ఇక డా.డేవిడ్ కిరణ్ కుమారైతే తన తండ్రిని గురించి చెబుతున్నప్పుడేగాక తలంపు వస్తేనే చాలు కన్నీళ్లపర్యంతమౌతుంటారు. తన భార్య ఉన్నతోద్యోగినియైనా తాను సేవలో ఇంతగా రానించడానికి ఆమె చేస్తున్న సహకారమెంతగానో ఉంటుందంటారు డా.డేవిడ్ కిరణ్‌కుమార్. అలాగే తమ తండ్రి రెవ.బి.జె.వి.ప్రసాద్ తరంనుంచి కూడా సేవలో తమకన్నివిధాలుగా సహకరించి ముందుకు నడిపేది తమ తల్లి శ్రీమతి అమ్మాజి ప్రసాద్ ప్రార్థనలే అంటారు డా.డేవిడ్ కిరణ్. తన తండ్రి సమకాలీనుల్ని, సహచర సేవకుల్ని, కుటుంబీకుల్ని గౌరవిస్తూ వారందరి దగ్గర మంచి సాక్ష్యం పొంది, వారి ప్రార్థనా సహకారాల్ని నిరంతరం పొందేందుకు డా.డేవిడ్ కిరణ్‌కుమార్ అహర్నిశలూ శ్రమిస్తుంటారు. కాబట్టే వారందరూ డా.డేవిడ్ కిరణ్‌కుమార్ ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటూ బలపరుస్తుంటారు. అందు రెవ.డా.ఎల్.ఎం.పి.ఎస్.కుమార్, బాప్టిస్ట్ సంఘ నాయకులు టి.డి.ఎస్.కుమార్, రెవ.మోజెస్ (యలమంచిలి), రెవ.జాన్ సుందర్‌రావు తదితరులెందరతోనోబాటు మన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కుటుంబీకులూ ఉన్నారు.




**13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు**

**శ్రీమతి విజయ చిత్రాంజన్**

గాజువాక, విశాఖపట్నం.







Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.